https://teluguislam.net



## అనుశోకము - ఊరడింపు

**82వ అంశం :** అనుశోకం (మృతుని బంధువులను ఊరడించడం) ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అనస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. ఎవరైనా ముస్లిం తన ముస్లిం సోదరుని కష్టకాలంలో ఊరడిస్తే అల్లాహ్ ప్రళయదినాన అతనికి అతి అందమైన విలువైన ఆకుపచ్చని దుస్తులు ధరింపజేసి ఆనందం ప్రసాదిస్తాడు. ఆ ఆనందం ప్రసాదించటం ఏమిటని ప్రశ్నించగా ఆయనిలా వివరించారు. అందరూ మెచ్చుకునేట్లు చేస్తాడు. (దీన్ని ఖతీబ్ మరియు ఇబ్నె అసాకిర్, అల్బానీగారు అహ్కాముల్ జనాయిజ్ పేజి163లో పేర్కొన్నారు.)

**83వ అంశం :** మృతుని సంబంధితులకు ఈ క్రింది హదీస్‌లో పేర్కొన్నవిధంగా ఊరడింపు కలిగించాలి.

**84వ అంశం :** మృతునికై ప్రార్థించే సమయాన స్వయంగా తనకొరకు కూడా ప్రార్థించుకోవాలి.

**85వ అంశం :** మృతుని వద్ద కూర్చుని మంచి మాటలే పలకాలి.

హజరత్ ఉమ్మెసలమా (రజియలహు అన్హా) ఇలా తెలిపారు అబుసల్మా చనిపోయినప్పుడు ప్రవక్తగారు పరామర్శించడానికి వచ్చారు. అతని కనులు తెరిచివుంటే వాటిని మూసివేసి ఇలా పలికారు. ఆత్మ శరీరం నుండి విడిపోయినప్పుడు కనులు దాన్నే చూస్తూ ఉండిపోతాయి. ఆయన పలుకులు విని అతని బంధువులు దుఃఖం పట్టలేక బిగ్గరగా ఏడ్వసాగారు. అప్పుడు ప్రవక్తగారు ఊరడిస్తూ ఇలా పలికారు. దుఃఖం సమయంలో తప్పుడు పలుకులు తప్పుడు ప్రార్థనలు కాక మీకు మా మృతునికి మంచి జరగాలని పలుకుతూ ప్రార్థించండి. మీ పలుకులపై దైవదూతలు 'ఆమీన్'

اللهمّ اغفر لأبى سلمة وارفع درجته فى المهديين واخلفه فى عقبه فى الغابرين واغفرلنا وله يا رب العالمين
وافسح له فى قبره ونور له فيه  رواه مسلم.(٢)

(ఓ అల్లహ్! ఈ ప్రార్థనలను స్వీకరింపుము) అంటారు. తర్వాత ప్రవక్తగారు మృతునికై ఇలా ప్రార్థించారు. ఓ అల్లాహ్! అబూసల్మాను క్షమింపుము, సన్మార్గాన్ని పొందిన సజ్జనుల్లో అతని స్థానాన్ని ఉన్నతపర్చుము. అతని తర్వాత అతని బంధువులకై నీవే అతని ప్రాతినిధ్యం వహించుము. (అనగా అతను లేని లోటు తీర్చి ప్రతిఫలంగా మంచి సదుపాయం కల్పించి వారిని రక్షింపుము) ఓ అల్లాహ్! సర్వలోకాల ప్రభువా! మమ్ము రక్షింపుము. ఈ మృతుని క్షమింపుము. అతని సమాధిని అతనికై విశాలపర్చుము. అతని సమాధిలో అతనికై కాంతి ప్రసాదించుము. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

గమనిక : మృతునికై అరబీలో ఇలా ప్రార్థించాలి. ఉదాహరణకు మృతుని పేరు అహ్మద్ ఐతే ప్రార్థనలో అతని పేరు పేర్కొనాలి. అనగా ఎవరు మరణిస్తే వారి పేరు ఈ క్రింది దూఆలో అహ్మద్ పేరు ఇవ్వబడుతుంది.

**86వ అంశం :** ఎవరైనా చనిపోతే అతనికై మూడు రోజులకంటే ఎక్కువ శోకించరాదు.

https://teluguislam.net



**87వ అంశం : ఎవరైనా పురుషుడు మరణిస్తే అతని భార్య అతని గురించి నాలుగు నెలల పదిరోజుల కంటె ఎక్కువ శోకించరాదు.**

హజరత్ ఉమ్మె హబీబా మరియు జైనబ్(రఅ) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ ﷺ గారు ఇలా బోధించారు. అల్లాహ్ మరియు అంతిమ దినం పై విశ్వాసమున్న ఏ స్త్రీ కూడ మృతుని గురించి మూడురోజులకు మించి శోకించరాదు. భర్త మరణిస్తే మాత్రం నాలుగు నెలలు పదిరోజుల వరకు శోకించవచ్చు. (బుఖారీ ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ అబ్దుల్లాహ్ బిన్‌జఫర్ (రజియల్లాహు అన్‌హూ) ఇలా తెలిపారు. జఅఫర్‌గారి మరణం తర్వాత వారింటికి పరామర్శా ఊరడింపుకై వచ్చే వారికై మూడురోజుల వరకు అనుమతిచ్చి, తర్వాత స్వయంగా ఆయన వచ్చి ఇలా పలికారు: ఈ రోజు తర్వాత నా సోదరుడైన జఅఫర్ గురించి మీరు శోకించవద్దు.(దీన్ని అబుదావూద్, నసాయి 4823 సహీహ్ అని పేర్కొన్నారు.)

ఇబ్నె సీరీన్ ఇలా తెలిపారు. ఉమ్మె అతియ్య కుమారుడు చనిపోయినపుడు మూడుదినాల తర్వాత ఆమె శోకం విడనాడిందనటానికి నిదర్శనంగా పసుపు పచ్చని రంగు తెప్పించి దాన్ని కొద్దిగా దుస్తులకు పూసుకుని ఇలా తెలిపింది: కానీ భర్త గురించి కాక, (అనగా భర్త గురించి నాలుగు నెలల పదిరోజుల వరకు శోకించవచ్చు.) (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**88వ అంశం : మరణించినతని ఇంటివారికై భోజనాహారాలు పంపించటం ప్రవక్తగారి సదాచారం.**

హజరత్‌అబ్దుల్లహ్‌బిన్ జాఫర్(రఅ) ఇలా తెలిపారు జాఅఫర్ గారి మరణవార్త తెలిసినప్పుడు ప్రవక్తగారు ఇలా తెలిపారు. జాఅఫర్ ఇంటివారికై ఆహార సదుపాయం చేయండి. దుఃఖం కారణాన వారు తమపనులు చేసుకోలేరు. (దీనిని తిర్మిజీ, అబుదావూద్, ఇబ్నెమాజా1306 హసన్ అని పేర్కొన్నారు.

**89వ అంశం : ఊరడింపు పరామర్శల సమయాన మృతుని సంబోధిస్తూ గట్టిగా ఏడ్వటం, అరుస్తూ శోకించటం, బట్టలు చించుకోవటం, మాతం చేయటం (శరీరాన్ని గాయపర్చుకోవటం, బాదుకోవటం) ఇవన్నీ నిషిద్ధ పనులు మరియు పాపకార్యాలు.**

హజరత్ అబుమాలిక్(రఅ) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. అజ్ఞానకాలం నాటి పనులు తప్పని తెలిసినా తర్వాతి వారు వాటిని విడనాడరు. అందులో నాలుగు ప్రత్యేక పాపకార్యాలు.

1.తన వంశంగొప్పదని గర్వించడం. 2.ఇతరుల వంశాలను, కులాలను నిందిచడం. 3. వర్షాలకై నక్షత్రాలను వేడుకోవటం. 4. మృతునిపై నౌహ చేయటం (అందరు సమావేశమై గట్టిగా ఏడ్వటం) తర్వాత ప్రవక్తగారిలా హెచ్చరించారు. నాయిహా (అనగా అజ్ఞానకాలంలో మృతునిపై ఏడ్వటానికి డబ్బులు తీసుకుని ఏడ్చే ప్రత్యేక కిరాయి స్త్రీ) తన మరణానికి ముందే క్షమాపణ వేడుకోకపోతే ప్రళయదినాన అందరియెదుట నిలబెట్టబడి మండుతున్న గంధకిపుల్లంగా మరియు తీవ్రంగా దురదకలిగించే అంగీక తొడిగింపబడుతుంది.(దీన్ని ముస్లిం463 పేర్కొన్నారు.)

హజరత్ ఉమ్మె అతియ్య(రఅ) ఇలా తెలిపారు. మేము (స్త్రీలు) మృతులపై నౌహ (బిగ్గరగా శోకాలు) చేయకూడదని ప్రవక్తగారు మాచేత వాగ్దానం చేయించారు. (బుఖారి, ముస్లిం)

https://teluguislam.net



**90వ అంశం :** ఊరడింపు, పరామర్శల సమయాన నిశ్శబ్దంగా కన్నీరు కార్చినా ఏడ్చినా పరవాలేదు.

హజరత్ అనస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్తగారి కూతురి ఖనన సమయాన నేను ప్రవక్తగారి చెంతనే ఉన్నాను. ప్రవక్తగారు సమాదివద్ద కూర్చున్నారు. ఆయన కనులనుండి కన్నీరుకారుచుండగా నేను చూశాను.(దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**91వ అంశం :** మృతుని ఇంట చిన్నదినం, పెద్దదినం అంటూ భోజన ఏర్పాట్లు నిషేధం.

హజరత్ జరీర్‌బిన్ అబ్దుల్లాహ్(రఅ) ఇలా తెలిపారు. మృతుని ఖననం తర్వాత మృతుని వారి ఇంట సమావేశం కావటం, వారివద్ద భోజనం చేయటం కూడా 'నౌహ' అనే పరిగణించేవారము. (దీన్ని అహ్మద్, అల్బానీగారు ఇబ్నెమాజాలో1308సహీహ్‌పేర్కొన్నారు.)

**అనుశోకము-ఊరడింపు ఈ విభాగంలో ప్రవక్తగారి సదాచారాలు మరియు అయన అనుచరుల సదాచారంతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు:**

1. ఊరడింపుకై చేతులెత్తి ప్రార్థించటం.

2. ఊరడింపు సమయాన చేతులెత్తి "ఫాతిహా" చదవటం.

3. ఊరడింపుకై వచ్చిన వ్యక్తి తనకంటే ముందు వచ్చిన వారిని సామూహికంగా ప్రార్థించమని కోరటం.

4. మృతుని ఇంట లేదా వేరే ప్రత్యేక ప్రదేశాన ఊరడింపు పేరుతో మూడురోజుల కంటే ఎక్కువ సమావేశం కావటం.

5. మరణం తర్వాత మొదటి షబె బరాత్ (ష అబాన్ పదిహేనవ రాత్రి) లేదా మొదటి పండుగ దినాన మళ్ళీ శో, అనుశోకాలు ప్రారంభించటం.